بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ      نَحْمَدُهٗ وَنُصَلّی عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ      وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

## Summary of Friday Sermon Huzur-e-Anwar 15.01.2016 (Telugu)

**అల్లాహ్ తఆలా తన మిత్రులను, పుణ్యమాచరించువారి సంతానమును తరతరాలుగా రక్షించును. కాని ఆ సంతానము, తరము కూడ పుణ్యమును ఆచరించవలెను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పుస్తకములను చదువుటకు మనము ప్రత్యేకముగా కృషి చేయవలెను. వీటితోటే మన ధార్మిక విద్య పెరుగును. ప్రచార ఉత్సాహము పెరుగును. మన విద్యలో కూడ శుభము కలుగును. మనము ఇస్లాం పతాకము నీడను ప్రపంచమును చేర్చువారగుదుము.**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 15.01.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో  ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

అల్లాహ్ తఆలా తన మిత్రులను, సత్కార్యుల సంతానమును తరతరాలుగా రక్షించును. కాని ఆ సంతానము, తరము కూడ పుణ్యమును ఆచరించవలెను. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు దీనిని ఉదహరించుచు హజ్రత్ అలీ (రజి) గురించి ఇట్లనిరి. గమనించుము! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రవక్తృత్వ ఆరంభ రోజులలో తమ వంశీయులకు సత్య సందేశమందించుటకు విందు ఏర్పాటు చేసి, ఇస్లాం సందేశమందించిరి. సమావేశమును పూర్తిగా నిశ్శబ్దము ఆవహించెను. అందరు మౌనము పాటించిరి. హజ్రత్ అలి (రజి) నిలిచి ఇట్లు వేడుకొనిరి. ఈ సమావేశములో ఉపస్థితులైన వారందరిలో నేను వయసులో చిన్నవాడినైను మీరు చెప్పిన విషయములో నేను మీకు సహకరింతును. సదా మీకు సహకరింతునని నేను ప్రతిజ్ఞ చేయుచున్నాను. అనంతరం మక్కాలో వ్యతిరేకత తీవ్ర స్థాయికి చేరినది. చివరికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానము చేయవలసి వచ్చినది. నీవే ఇక్కడే పడుకొని యుండుము, తద్వారా నేను ఇక్కడ పడుకొని యున్నానని శత్రువు భావించునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన మంచముపై హజ్రత్ అలీ (రజి) ని పరుండబెట్టే అనుగ్రహము పొందిరి. శత్రువు బయట సమూహముగా నిలబడి యున్నాడు, ఉదయం వారికి తెలిసినప్పుడు నన్ను హమతాముర్చటకు వెనుకాడరని అప్పుడు హజ్రత్ అలీ (రజి) అనలేదు. ఎంతో ప్రశాంతంగా వారి మంచముపై పడుకొనిరి. ఉదయం అవిశ్వాసులకు తెలిసినప్పుడు వారు హజ్రత్ అలీ (రజి) ను తీవ్రంగా కొట్టిరి. కాని అప్పటికే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానము చేసియుండిరి. ఈ త్యాగము హజ్రత్ అలీ (రజి) నకు తరువాత ఎన్ని వరములను ప్రసాదించెను. అప్పుడు ఈ త్యాగ ఫలితముగా వారికెంత వరకు గౌరవము లభించునో అల్లాహ్ తఆలాకు మాత్రమే తెలిసియుండెను. హజ్రత్ అలీ (రజి)కు మాత్రమే కాదు పుణ్యమును ఆచరించే వారి సంతానము, తరాలకు కూడ అల్లాహ్ తఆలా గౌరవించెను. హజ్రత్ అలీ (రజి)కు అల్లాహ్ తఆలా అందించిన మొదటి శుభమేమనగా వారిని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లుడిగా సత్కరించెను. తరువాత హజ్రత్ అలీ (రజి) వివిధ కార్యముల వలన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఎంతో ప్రశంసించిరి. ఒక సారి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధము కొరకు వెళ్లుచుండగా హజ్రత్ అలీని మదీనాలో యుండవలెనని ఆదేశించిరి. ఓ దైవ ప్రవక్త! మీరు నన్ను స్త్రీలు, పిల్లలతో యుంచి పోవుచున్నారా? అని హజ్రత్ అలీ అడిగిరి. వారిట్లనిరి. ఓ అలీ ! హారూన్‌కు మూసాతో యున్న సంబంధము నీకు నాకు మధ్య ఏర్పడాలని నీకు ఇష్టం లేదా? హజ్రత్ హారూన్‌ను హజ్రత్ మూసా వెనుక వదిలి పోయిరి. దీనితో హజ్రత్ హారూన్ గౌరవము తగ్గలేదు. హజ్రత్ అలీ గౌరవమును కూడ అల్లాహ్ తఆలా ఇట్లు నిలిపెను. వారి వరకే కాక ఇస్లాంలో గతించిన అధిక దైవ మిత్రులు, సజ్జనులు హజ్రత్ అలీ కుటుంబములోనే గడిచిరి. ఆ దైవ మిత్రులకు కూడ అల్లాహ్ తఆలా మహిమలు, తమ సహాకారములు అందించెను.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ద్వారా నేనొక సంఘటన విన్నానని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పేరున హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. ఆ సంఘటన ఏమనగా ఇమామ్ మూసా రిజాను

ఏదో ఒక కారణముచే హారూనర్రషీద్ బంధించి చేతులు, కాళ్లను త్రాడుతో కట్టివేసిరి. హారూనర్రషీద్ తన భవంతిలో సుఖంగా మెత్తటి మెత్తలపై నిద్రించుచుండెను. అతడు స్వప్నములో ఇట్లు చూసెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చిరి, వారి ముఖములో కోపమును సూచించు లక్షణములు కనిపించుచున్నవి. వారిట్లనిరి. హారూనర్రషీద్ నీవు నాతో ప్రేమను ప్రకటింతువు. కాని నీకు సిగ్గు లేదా! నీవు సుఖంగా మెత్తటి మెత్తలపై నిద్రించుచుండగా మా బాబు తీవ్ర వేడిలో కాళ్లు, చేతులు కట్టివేసి కారాగారములో పడియున్నాడు. ఈ దృశ్యమును చూచి హారూనర్రషీద్ ఆందోళన చెంది లేచి కూర్చొనెను. కారాగారములోనికి వెళ్లి తన చేతులతో ఇమామ్ మూసా రిజా కాళ్ల, చేతుల తాళ్లను విప్పివేసెను. వారు హారూనర్రషీద్‌తో ఇట్లనిరి. మీరు నాకు బద్ధ వ్యతిరేకిగా యుండిరి. ఇప్పుడేమైనది, స్వయముగా ఇక్కడికి వచ్చినారు. హారూనర్రషీద్ తన స్వప్నము వినిపించి, యదార్ధము తెలియనందున నేను మీతో క్షమాపణ కోరుచున్నానని అనిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఇప్పుడు చూడుము. ఆ కాలమునకు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కాలము ఎంత దూరముగా యుండెను. దిక్కు లేని స్థితిలో తిరుగుచున్నట్లు మనము అనేక రాజుల సంతానమును చూచినాము. మరో వైపు చూడుము! హజ్రత్ అలీ (రజి) తరువాత ఎన్నో తరాల తరువాత కూడ అల్లాహ్ తఆలా ఒక రాజును స్వప్నములో భయపెట్టుచున్నాడు. వారితో మర్యాదగా వ్యవహరించవలెనని ఆజ్ఞాపించుచున్నాడు. హజ్రత్ అలీ (రజి)కు ఈ గౌరవము తెలిసియుండినచో, వారికి పరోక్ష విద్య తెలసినచో, కేవలం గౌరవము కొరకు వారు ఇస్లాంను స్వీకరించినచో వారి విశ్వాసము ఒక వ్యాపారము, దుకాణముగా మాత్రమే మిగిలిపోయేది. ఏదేని బహుమానమునకు కారణము అయ్యేది కాదు.

ఒక దైవ మిత్రుని గురించి తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. అతడు పడవలో ప్రయాణించుచుండెను. సముద్రంలో భారీ వర్షం మొదలయ్యెను. పడవ మునుగుటకు సిద్ధముగా యుండగా వారి ప్రార్థనతో రక్షించబడెను. నీ వల్ల అందరిని రక్షించినామని దుఆ చేయుచుండగా ఆ మహా వ్యక్తికి దైవవాణి అందెను. వారిట్లనిరి. చూడుము. ఈ విషయములు కేవలం గాలి లెక్కలతో లభించవు. ఇందుకు కష్టించవలసి యుండును. అల్లాహ్ తఆలాతో సంబంధము నెరపవలసి యుండును. తమ తాత ముత్తాతల పుణ్యములను కొనసాగించవలసియుండును. మానవుడు స్వయముగా పుణ్యములను ఆచరించుచు అల్లాహ్ తఆలాతో సంబంధము కలిగియున్నప్పుడే సత్కార్యుల సంతానమగుట, దైవమిత్రుల సంతానమగుట, మహానుల సంతానమగుట ప్రయోజనము కలిగించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ప్రస్తావించిన మరి కొన్ని విషయములను నేనిప్పుడు ప్రవేశపెట్టెదను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సామూహిక నమాజ్ పాటించుట గురించి వారిట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు నమాజ్ ఎంత ఇష్టముండెననగా అనారోగ్యము వలన వారు రాలేకపోయినప్పుడు గృహములోనే నమాజ్ చేయవలసియుండినచో తల్లి గారిని లేదా ఇంటి పిల్లలను తీసుకొని సామూహిక నమాజ్ చదివేవారు. కేవలం నమాజ్ చదవడమే కాదు సామూహిక నమాజ్ చదివేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా ఒక సందర్భమున సామూహిక నమాజ్ ప్రాముఖ్యత గురించి ఇట్లు ఉపదేశించిరి. మానవులందరిని ఒక్క ప్రాణిగా చేయాలని అల్లాహ్ తఆలా అభీష్టము. అతని బహిరంగ ఐక్యత. వారిట్లనిరి. తస్బీహ్ గింజల వలె అందరు ఒక సంపూర్ణ ఐక్యత దారములో పొందబడ వలెననే ధర్మ అభీష్టము. అందరిని ఏకము చేయుట, ఒక్కటిగా మార్చగలదే ధర్మము. సామూహికంగా చదువబడే ఈ నమాజులు ఐక్యత కొరకే. తద్వారా ప్రార్థనలు చేయువారందరు ఒక్క ఉనికిగా పరిగణించబడుదురు. కాంతి గల వ్యక్తిలోని కాంతి బలహీనంగా యున్నవారిలో ప్రసవించుటకే పరస్పరము అందరు కలిసి యుండాలనే ఆదేశము గలదు. అనగా నమాజ్ చేయువారు ఒకరు మరొకరితో శక్తి పొందవలెను. ఈ సంపూర్ణ ఐక్యతను ఏర్పరచు, స్థిరపరచు ఆరంభము అల్లాహ్ తఆలా ఇట్లు చేసెను. వీధిలోని మస్జిదులో వీధి వాసులందరు నమాజ్ చదవాలని మొదట ఆదేశించెను. తద్వారా ప్రవర్తనలు ఇచ్చిపుచ్చుకొందురు. కాంతులు కలిసి బలహీనత దూరమగును. పరస్పరము పరిచయం ఏర్పడి ఆప్యాయత ఏర్పడును. పరిచయం చాలా గొప్ప వస్తువు. ఐక్యతకు మూలమైన ఆప్యాయత పెరుగును. సామూహిక నమాజ్‌లో వ్యక్తిగత లాభముతో పాటు జాతీపరమైన లబ్ది కూడ కలుగును. నామజుల కొరకు మస్జిదులకు రాని వారు లేదా పరస్పర తగాదములను దూరము చేసుకొని ఆప్యాయత, సంబంధమును కల్పించుకొననిచో వారికి నమాజులు ఎలాంటి ప్రయోజనము కలిగించవు. ఎందుకనగా ప్రార్థనతో పాటు ఐక్యత, ప్రేమ కూడ పరస్పరము ఏర్పడుట నమాజ్ ఉద్దేశము. అది ఏర్పడదు. కనుక ఈ భావనతో మనము మన నమాజులను రక్షించవలెను. మనము సంఘటితమై అల్లాహ్ తఆలా ఆస్థానములో ఆమోదిత నమాజులను

సలుపేవారమగుటకు, అతని ప్రీతిని పొందువారమగుటకు ఈ భావనతో మనము మస్జిదులకు రావలెను.

నమాజులను విడిచిన ఒక సంఘటనను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేరున హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లు ప్రస్తావించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలుపేవారు. ఒక సారి హజ్రత్ ముఆవియా ఉదయం నిద్ర లేవలేదు. లేచిన తరువాత చూడగా నమాజ్ సమయము దాటిపోయెను. అందుకు పగలంతా వారు రోధించిరి. రెండవ రోజు వారు స్వప్నములో ఇట్లు చూచిరి. ఒక వ్యక్తి నమాజ్ కొరకు నిద్ర లేపుచున్నాడు. మీరెవరని వారు అడగగా నేను షైతాన్‌ను. నిన్ను నమాజ్ కొరకు లేపుటకు వచ్చినాను. నీవు నమాజ్ కొరకు ఎందుకు లేపుచున్నావని వారనిరి. ఇదేమి విషయము. నిన్ను నిద్రించాలని నేను నిన్ను ప్రోత్సహించితిని. నీవు నిద్రించితివి. నమాజ్ చదవనందుకు పగలంతా నీవు దుఖించితివి. కలత చెందితివి. సామూహిక నమాజ్ కంటే అనేక రెట్లు ఎక్కువ పుణ్యము ఇవ్వమని అల్లాహ్ తఆలా ఆదేశించెను. అందుకే నేడు కూడ అధిక పుణ్యము నీవు పొందకూడదని నేను నిన్ను నిద్ర లేపుటకు వచ్చినాను. మానవుడు షైతాన్ మాటకు విరుగుడు చేసినప్పుడు అతడు నిరాశ చెంది వెళ్ళిపోవును. కనుక ప్రతి సందర్భమున షైతాన్‌ను మనము కూడ నిరాశకు గురి చేయవలెను. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు సాధ్యమైనంత వరకు ప్రయత్నించవలెను. అతని ఆదేశములను పాటించుటకు కృషి చేయవలెను. తమ నమాజులను రక్షించుచు సమయమున చదువుటకు ప్రయత్నించవలెను.

కొన్ని సార్లు విషయమును లోతుగా అర్థము చేసుకోకుండానె పలు విషయములలో కొందరు తమ అభిప్రాయమును వ్యక్తపరతురు. ఇందుకు బలహీన స్వభావికులు మోసపోవుదురు కూడ. ఒక సంఘటనను ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. ఒక వివాహ విందులో ఒక వ్యక్తి ఎడమ చేతితో నీరు త్రాగుచుండగా నివారించితిని. ఏదేని కారణము లేనిచో కుడి చేతితో నీరు త్రాగమని చెప్పితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఎడమ చేతితో నీరు త్రాగేవారని అతడనెను. వాస్తవానికి హజ్రత్ గారు అలా చేయడానికి ఒక కారణముండెను. వారు బాల్యములో పడిపోయినందున వారి చేతికి గాయమయ్యెను. తద్వారా చెయ్యి ఎంత బలహీనమైనదనగా దానితో గ్లాస్ లేపగలిగేవారు. కాని నోటి వరకు తీసుకెళ్లడం అసాధ్యమయ్యేది. కాని ఆచారమును పాటించుటకు ఎడమ చేతితో గ్లాస్ లేపేవారు కాని కుడి చేతితో సహాయము తీసుకునేవారు. కాని ఇవి తొందరపాట్లు. తద్వారా తప్పుడు ఆచారాములను పుట్టించును. మానవుడు తనంతట తానే తప్పుడు వివరములు చేసి స్వయముగా తప్పుడు ఫలితములను వెలికితీయును.

నమ్మకము పేరున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వినిన ఒక సంఘటనను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. వారిట్లనేవారు. సుల్తాన్ అబ్దుల్ హమీద్ ఖాన్ ఒక విషయము నాకు చాలా నచ్చినది. యూనాన్‌తో యుద్ధము చేయవలసి వచ్చినప్పుడు సుల్తాన్ అబ్దుల్ హమీద్ ఉద్దేశము యుద్ధము చేయాలని యుండెను. కాని మంత్రుల ఉద్దేశము లేకుండెను. కనుక వారు అనేక సాకులు తెలిపిరి. తుదకు వారిట్లనిరి. యుద్ధము కొరకు ఇది, అది అన్ని సిద్ధముగా యున్నవి. కాని యుద్ధమునకు అనివార్యమైన ఒక ముఖ్యమైన విషయమును ప్రస్తావించి ఇది లేదని అనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. మంత్రులు సాకులు తెలిపి, కష్టములను సూచించి ఫలానా వస్తువు సిద్ధము లేదని అనిరి. అప్పుడు ఏదో ఒక విషయము అల్లాహ్‌కు కూడ అప్పగించవలెనని సుల్తాన్ అబ్దుల్ హమీద్ అనెను. సుల్తాన్ అబ్దుల్ హమీద్ ఈ వాఖ్యముతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా ఆనందపడేవారు. నాకు ఇతని ఈ విషయము చాలా నచ్చినదని అనేవారు. విశ్వాసుడు తన ప్రయత్నములలో ఒక విషయమును అల్లాహ్ తఆలాకు కూడ అప్పగించవలసి యుండును. ప్రగతి చెందిన దేశములు దేవునితో దూరమై ప్రగతి సాధించుచున్నవి, ముస్లిములు ధర్మము వలన క్షీణత చెందుచున్నారని యువకుల ఆలోచనలలో ప్రశ్న ఉత్పన్నమగును. వాస్తవానికి ముస్లిములు తమ సోమరితనం వలన, నమ్మకమును తప్పుగా భావించినందున తమ పలుకుబడి కోల్పోయిరి. బలహీనతకు గురగుచున్నారు. ఎక్కడైనా ఏమైనా చేసినచో పూర్తిగా తప్పుడు వ్యవహారముండును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. ఆకాశములో మీ ఆహారమున్నది, మీతో వాగ్దానము చేయబడినది కూడ యున్నది. దీనితో ఒక అవివేకి మోసపోయి ప్రయత్నములను నలిపివేయును. ఆకాశములో మీ ఆహారమున్నది, మీతో వాగ్దానము చేయబడినది కూడ యున్నదని అల్లాహ్ తఆలా చెప్పినందున ఏమియును చేయవలసిన అవసరం లేదు, అల్లాహ్ తఆలా అంతా పంపునని ముస్లిములు భావించుచున్నారు. వాస్తవానికి అల్లాహ్ తఆలా జుమా అధ్యాయములో ఇట్లనెను. మీరు భూమిలో విస్తరించి అల్లాహ్ శుభమును అన్వేషించుము. అన్వేషించుట అనగా కష్టపడుట, తమ శక్తులను ఉపయోగించుటయే దేవుని శుభము. కొందరు మోసపోయి కారణములపైనే ఆధారపడి యుందురు. కొందరు దేవుడు ప్రసాదించిన శక్తులను నిరుపయోగముగా

భావింతురు. ఇట్లనిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధమునకు వెళ్లేటప్పుడు సన్నద్ధమయ్యేవారు. అశ్వములను, ఆయుధములను తీసుకొనేవారు. కొన్ని సార్లు రెండు రెండు రక్షణ కవచములు ధరించేవారు. ఖడ్గము కూడ నడుముకు కట్టుకునేవారు. ప్రజల నుండి నిన్ను రక్షింతునని అల్లాహ్ తఆలా వాగ్దానము చేసియుండెను. ప్రయత్నము తరువాత నమ్మవలెనని ఆదేశమున్నది. ఇదే విధముగా ప్రతి సమస్యలో నమ్మవలెనని ఆదేశమున్నది. లేనిచో దేవుని సహాయము లభించదు.

'రాజులు నీ వస్త్రములతో శుభము అన్వేషింతుర'ను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవవాణిని హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) చాలా అందమైన రీతిలో ఇట్లు ప్రస్తావించిరి. రాజులు హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) వస్త్రములతో శుభము అన్వేషించే సమయము వచ్చినప్పుడు వారి సహచరులు, అనుచరులు, ఆ తరువాతి అనుచరులతో కూడ వారి స్థాయిని బట్టి శుభము పొందుదురు. శక్తి లభించినప్పుడు మీరు హింసకు పాల్పడకూడదని మీరు అల్లాహ్ ఆలాతో దుఆ చేయుచుండుము. మీరు ఆనందమును జరుపుకున్నప్పుడు ఇస్తిఘ్ఫార్ కూడ చేయుము. తమ కొరకు, ఇతరుల కొరకు కూడ దుఆ చేయుము. (ఇది చాలా ముఖ్యమైన విషయము. నేడు మనము శాంతి, శాంతి అని మాట్లాడుతాము. సంధి విషయములను మాట్లాడుకుంటాము. సర్వము లభించి, రాజులు అహ్మదీ ముస్లిములై, శుభము పొందుటకు ప్రయత్నించినప్పుడు మన శాంతి, సంధి వ్యాపించవలెను. అప్పుడు ప్రేమానురాగం, విస్తరించవలెను. లేనిచో నోటి మాటలు విధిలేనివగును) హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ దైవవాణి పూర్తి అయ్యే రోజులు దూరము లేవు. మీరు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములతో శుభమును అన్వేషించినప్పుడే వారు వారి వస్త్రములతో శుభమును అన్వేషింతురు. మీరు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములతో శుభములను అన్వేషించడం మొదలు పెట్టినప్పుడే వారి వస్త్రములతో శుభమును అన్వేషించు స్థితులను అల్లాహ్ ఏర్పాటు చేయును. ప్రచారము జరుగును. రాజరికములు వచ్చును. అప్పుడు వారు వస్త్రములతో శు భమును అన్వేషించుటకు ప్రయత్నింతురు. (పవిత్ర వస్తువులను భద్రపరచు గురించి హుజూర్ మార్గదర్శనము చేసిరి.)

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకముల ప్రస్తావన వచ్చెను. ఆరంభములో పుస్తకములు ఎలా ప్రచురించబడేవో ప్రస్తావింతును. హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) లేఖకుల నాటకాలను భరించుచు, మంచి నాణ్యత కొరకు ప్రయత్నించేవారు. సాధారణ లేఖకునితో వ్రాయించి పుస్తకమును చెడగొట్టుట హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ)నకు ఇష్టముండేది కాదు. ఎందుకనగా ప్రజల దృష్టిలో ఆ పుస్తక విలువ తగ్గిపోవును. తమ పుస్తకముల ముద్రణ గురించి హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ)ప్రత్యేక శ్రద్ధ కనిపించును. ఇస్లాం రక్షణ, దాని అందము గురించి సాధ్యమైనంత వరకు మంచి వస్తువు ఇతరుల ముందు ప్రవేశపెట్టాలని, స్వంత ప్రజల విద్యను పెంచుటకు కూడ ఉత్తమ రీతిలో ఇస్లాం విద్య ముందుకు రావాలని దీని ద్వారా తెలియును.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను చదువుటకు మనము ప్రత్యేకముగా కృషి చేయవలెను. వీటితోటే మన ధార్మిక విద్య పెరుగును. ప్రచార ఉత్సాహము పెరుగును. మన విద్యలో కూడ శుభము కలుగును. ప్రపంచమును మనము ఇస్లాం పతాక నీడన చేర్చుటకు అర్హులగుదుము. నవయువకులు ఇటు వైపు శ్రద్ధ వహించవలెను. అప్పుడే రాజులు నీ వస్త్రములతో శుభమును అన్వేషించు అను దైవవాణి వాస్తవికత ప్రత్యక్షమగును. అది మనకు అర్థమగును. మనము ప్రచార గొప్ప ప్రామాణికములను ఏర్పరచుదుము. ఈ విషయమును అర్థము చేసుకునే అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కలిగించుగాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ ముగ్గురు మృతులు గౌ॥ చౌధ్రి అబ్దుల్ అజీజ్ డోగర్ (రబ్వా), గౌ॥ గులాం సురూర్ బట్ గారి సతీమణి గౌ॥ ఇక్బాల్ నసీమ్ అజ్మత్ బట్, గౌ॥ ఖురైషి ముహమ్మదఎ షఫీ ఆబిద్ దర్వేష్ గారి సతీమణి గౌ॥ మర్యమ్ సిద్దీఖ గార్ల సద్గుణములు, సేవలను ప్రస్తావించి అంత్యక్రియ నమాజ్ చదివింతునని ప్రకటించిరి.

❋❋❋

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................